మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- సాయివైభవ్ కాలనీలో హరిత వైభవోత్సవం

శేరిలింగంపల్లి, జూన్ 15 : మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా ప్రతి ఓక్కరూ భావించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఖాజగూడ సాయివైభవ్ కాలనీలో నిర్వహించిన 'హరిత వైభవోత్సవం' కార్యక్రమంలో ఎమ్మెల్యే గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి పాల్గొని వివిధ రకాల ఔషధ, పండ్లు, పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర కాలనీలకు ఆదర్శంగా సాయివైభవ్ కాలనీ పచ్చనిచెట్లతో ఆహ్లాదకరంగా మారాలన్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్ల పక్కన ఉపయోగకరమైన మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని గుర్తుచేశారు. మానవాళి మనుగడకు మొక్కలు శ్రీరామ రక్షగా నిలుస్తాయని, సమస్త జీవకోటికి ప్రాణాధరం మొక్కలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పద్మావతి, కాలనీ సెక్రటరీ సుజిత్‌కృష్ణ, ట్రెజరర్ సరస్వతీ, కాలనీవాసులు సిద్దార్థ్, నవీన్, సత్యనారాయణ, రాజు, బీఆర్ఎస్ నాయకులు గణేశ్ ముదిరాజ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఖాజగూడ సాయివైభవ్ కాలనీలో హరిత వైభవోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, తదితరులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు

దుండిగల్,జూన్ 15 : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు

కుత్బుల్లాపూర్,జూన్ 15 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తెలంగాణ ఉద్యమకారుడు, పార్టీ సీనియర్ నేత సంపత్ మాధవరెడ్డి ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యచరణ, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మాజీ సీఎం సూచించినట్టు తెలిపారు.

పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మియాపూర్ , జూన్ 15 : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ శనివారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందితో మ్యాన్‌హోళ్లలో పేరుకున్న వ్యర్థాలు, చెత్తను శుభ్రం చేయించారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసీపీ

మూసాపేట, జూన్15: బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, అల్లాపూర్, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ల ఆధ్వర్యంలో వివిధ సంఘాల మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు కృష్ణమోహన్, ఉపేందర్ రావు, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తుర్కచెరువు అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్

దుండిగల్, జూన్ 15 : బాచుపల్లి మండలం నిజాంపేట్‌లోని తుర్కచెరువు చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 53 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు అన్యాక్రాంతం కాకుండా శనివారం చెరువు చుట్టూ సరిహద్దులను గుర్తించి స్తంభాలను పాతారు. కొద్ది రోజుల్లోనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, ఏఈ సారా, బాచుపల్లి ఆర్ఐ కవిత, టౌన్‌ప్లానింగ్ అధికారి ప్రశాంతి, ఎస్ఐ సత్యనారాయణ, కార్పొరేటర్ జ్యోతిరెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణకు వినతులు

దుండిగల్,జూన్ 15 : బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను శనివారం ఆయన కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కౌన్సిలర్ కృష్ణ ప్రజా సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

దుండిగల్,జూన్ 15 : చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా 33/11కేవీ బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్,11కేవీ ఐడీఏ-2 ఫీడర్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బి.సాయికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోతిమిల్క్ ఇండస్ట్రీయల్ ఏరియా, హ్యాట్సన్ ఆగ్రో, హైటెక్ కంపెనీ, మయూరీగ్రానైట్స్, డైమండ్ టూల్స్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సత్కరిస్తున్న బైరి ప్రశాంత్‌గౌడ్, తదితరులు

కుత్బుల్లాపూర్, జూన్ 15 : స్థానిక సమస్యలను పరిష్కరించాలని శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గాంధీనగర్‌లో సమస్యలు పరిష్కరించండి..

జగద్గిరిగుట్ట : రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని స్థానిక నేతలు శనివారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల రెయిలింగ్, ప్రధానరహదారిపై బస్ షెల్టర్, సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. జల్దాలక్ష్మీనాథ్, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన జీవీపీల్లో పూల మొక్కలు నాటాలి

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ అభిలాష అభినవ్

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 15 : కాలనీలు, బస్తీల్లో తొలగించిన జీవీపీల స్థానంలో పూల మొక్కలు నాటి... చెత్త చెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో డీసీలు, ఎస్డబ్ల్యూఎం డీసీ, డీపీవో, ఏఎంహెచ్‌వో, సీవో, ఆర్‌పీలు, ఆర్‌డబ్ల్యూఏ, రాంకీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ... జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్ల పరిధిలో 369 జీవీపీలు ఉండగా... ప్రత్యేక కార్యాచరణతో 347 జీవీపీలను తొలగించడం అభినందనీయమన్నారు. మిగిలిన 22 జీవీపీలను తొలగించాలని ఆదేశించారు. కాలనీలు,బస్తీల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోను పంపించాలని, ప్రతి ఒక్కరూ చెత్త, వ్యర్థాలను ఆటోల్లో వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించిన జీవీపీల స్థానంలో పూల, పచ్చని మొక్కలను నాటాలని, చాయ్ పే చర్చా లాంటి కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో నిబంధనల మేరకే.. నియామకాలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 15 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిధిలో నిబంధనలకు మేరకే నియామకాలు చేపడుతున్నామని, విద్యార్థి సంఘాల ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకునే బాధ్యత వర్సిటీ,కళాశాల బాధ్యులపై ఉంటుందన్నారు. ఫీజు బకాయిలు ఉన్నప్పటికీ విద్యార్థుల విన్నపం మేరకు అన్ని రకాల పరీక్షలకు అనుమతించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను ఆయా డిపార్ట్‌మెంట్‌ల విభాగాధిపతులు, ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. విద్యార్థులు చేస్తున్న ఆరోపణలను వర్సిటీకి చెందిన భోధనేతర సంఘం ప్రతినిధులు ఖండిస్తున్నట్లు తెలిపారు.



అలరించిన భరతనాట్య ప్రదర్శన

కొండాపూర్, జూన్ 15 : మాదాపూర్ శిల్పారామంలో శనివారం పలువురు కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెవ డాన్స్ అకాడమీ గురువు ముఖర్జీ శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శనలు అద్యంతం అలరించాయి. శాన్వి, షనాయా, సహస్ర, తన్వి, సాత్విక, శ్రీకా, వైష్ణవి, వీక్ష, దివ్యా, ఓజస్విని, నిత్య, మహి, సాంచి, నేత్ర,ఆకాంక్ష నిర్వహించిన భరతనాట్య రూపకం ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

అధికారులు కూల్చివేసిన షెడ్డు

దుండిగల్,జూన్ 15 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లను శనివారం మున్సిపల్ అధికారులు సిబ్బందితో కూల్చివేయించారు. పలు వార్డుల్లో ఇటీవల అనుమతులు లేకుండా విచ్చలవిడిగా షెడ్లు నిర్మిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో బౌరంపేట్ జీపీఆర్ లే అవుట్‌లో ఓ షెడ్డుతో పాటు డీ,పోచంపల్లిలోని పల్లవి ఆశ్రమం సమీపంలో వెలసిన మరో షెడ్డును కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టిన ఉపేక్షించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన నృత్యాభినయం

మాదాపూర్, జూన్ 15: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహిని అధ్యక్షురాలు, పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్యపు రం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తొలుత నందకాయ, అన్నమ గాయత్రి, శ్రీ మద్విదీయ చరితామృత అనే గురుస్తుతితో ప్రారంభించారు. పలు సంకీర్తనలకు రాగసుధ డాన్స్ అనూరాధ శిష్య బృందం వర్ణిక, శ్రీ కావ్య, స్వాతి, వర్ష, అలేఖ్య, వైష్ణవి, రమ్యశ్రీ, మోక్షగ్నా, ఖుషి, కీర్తన, నవ్య, అనిక, యష్మిత, అక్షిత, ప్రవళిక చేసిన నృత్యాభినయం అలరించింది. అనంతరం వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి ప్రసాద వితరణ గావించారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం..

గజానన్ కోఆపరేటీవ్ సోసైటీ కాలనీ అపార్టుమెంట్ వాసులతో మాట్లాడుతున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, జూన్ 15: డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. శనివారం గోపన్‌పల్లి గజానన్ కోఆపరేటీవ్ సోసైటీ కాలనీలో వివిధ అపార్టుమెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ స్థానికంగా పర్యటించారు. కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి ప్రధాన రహదారి నిర్మించాలని కాలనీవాసులు కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రణాళి కలు సిద్ధం చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అపార్టుమెంట్ వాసులు శ్రవణ్‌కుమార్, భానుప్రకాశ్, సందీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

ఇందుమతి

జగద్గిరిగుట్ట, జూన్ 15 : కాలేజీకి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్టలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్న సౌభాగ్యవతి, విజయ్ దంపతులకు డిగ్రీ చదువుతున్న కుమార్తె ఇందుమతి(19) ఉన్నది. ఈనెల 14న కాలేజీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఇందుమతి తిరిగి రాలేదు. ఫోన్‌కూడా ఇంట్లోనే వదిలి వెళ్లింది. ఆచూకీ లభించకపోవడంతో యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

మరో మహిళ ..

జగద్గిరిగుట్ట : ఇంటినుంచి వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన జగద్గిరిగుట్టలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా సింగాపూర్‌కు చెందిన వినోద(55) జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్‌లో ఉంటున్న కుమార్తెను చూసేందుకు నాలుగురోజులక్రితం వచ్చింది. శుక్రవారం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో వినోద కూతురు శ్రావణి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

మతిస్థిమితం సరిగ్గా లేని యువతి..

గాయత్రి (ఫైల్)

బాలానగర్ , జూన్ 15 : మతిస్థిమితం సరిగ్గా లేని యువతి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ముషీరాబాద్, అశోక్‌నగర్ సమీపంలో ఆర్‌సీరెడ్డి కాలనీకి చెందిన జంగం గాయత్రి (23) మానసిక స్థితి సరిగ్గాలేదు. ఈనెల 12న బాలానగర్ ఇందిరానగర్‌లో నివాసముండే ఆమె అత్త నాగలక్ష్మి గాయత్రిని మియాపూర్ కల్వరీ టెంపుల్ ఆసుపత్రిలో చికిత్స చేయించడం కోసం తన ఇంటికి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నాగలక్ష్మి బయటకెళ్లి తిరిగి వచ్చేసరికి గాయత్రి ఇంట్లో కనిపించలేదు. పరిసరాల్లో గాలించినా ఫలితం లేకపోవడంతో బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చిత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు

శేరిలింగంపల్లి, జూన్ 15 : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తన జన్మదిన వేడుకలను శనివారం గౌలిదొడ్డి సాంఘిక, సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల నడుమ జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేశారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు, బాలుర ఐఐటీ విద్యార్థులతో కలిసి కాసేపు మాట్లాడారు. గురుకుల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, సహ కార్యదర్శి సక్రునాయక్, రీజినల్ కోఆర్డినేటర్ శారదతోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు జన్మదన శుభాకాంక్షలు

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమమార్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న డప్పు నరేందర్

కుత్బుల్లాపూర్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా దూలపల్లి పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డప్పు నరేందర్ తన అనుచరులతో వెళ్లి డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కకు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. – కేపీహెచ్‌బీ కాలనీ

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి..

మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్ , జూన్ 15 : ఫతేనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ మేయర్‌ను కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ కోరారు. శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటికలో పెండింగ్ పనుల పూర్తి, కాలనీల్లో రోడ్డు నిర్మాణ పనుల కోసం తగిన నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

చెరబండరాజునగర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్ , జూన్ 15 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ చెరబండరాజునగర్‌లోని ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. సకల సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ నర్రా దేవేందర్‌రెడ్డి, ఆర్ శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణం

కల్యాణంలో పాల్గొన్న బండి రమేశ్, వెంకటేశ్వరరావు తదితరులు

అల్లాపూర్, జూన్ 15; శ్రీవివేకానందనగర్ కాలనీలోని శ్రీభూనీలాసమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం శ్రీనివాస కల్యాణం కన్నుల పండువగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, బీజేపీ మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మెన్ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్–అంజమ్మ దంపతులు స్వామి వారికి 2కిలోల వెండితో కాసుల పేరు సమర్పించారు. అనంతరం లడ్డూ వేలంలో రూ. 1,10,116లకు పుప్పాల రజిత లడ్డూను దక్కించుకున్నారు. కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బాలానగర్ , జూన్ 15 : బాలానగర్ పీఎస్ పరిధిలో తాగిన మైకంలో ఓ వ్యక్తి కిందపడి గాయపడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్ గుడేన్‌మెట్‌కు చెందిన ముత్తంగి కృష్ణగౌడ్ (38) కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం రాత్రి తాగిన మైకంలో గుడేన్‌మెట్ చౌరస్తా సమీపంలో కింద పడిపోయాడు. తలకు బలమైన గాయమైంది. గాంధీలో చికిత్స పొందు తూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. బాలానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సన్మానం

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వైశ్య ప్రముఖులు

కొండాపూర్, జూన్ 15 : ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం వైశ్య లైమ్‌లైట్ ఆవార్డ్స్ ఫర్ మెన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా వైశ్య సంఘంలో ఉత్తమంగా నిలిచిన పురుషులను గుర్తించి సన్మానించినట్లు వైశ్య లైమ్‌లైట్ వ్యవస్థాపకుడు ఇమ్మడి శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

బోడి మధు(ఫైల్)

కుత్బుల్లాపూర్,జూన్ 15 : ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో భాదపడుతున్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్ఐ సరిత తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ నెల్లూరు జిల్లా లింగసముద్రం ప్రాంతానికి చెందిన బోడి మధు(41) కొన్నెండ్ల కిందట భార్య సరోజిని, ఇద్దరు పిల్లలతో కలిసి నగరానికి వలస వచ్చి సుభాష్‌నగర్‌లో ఉంటున్నాడు. కాంట్రాక్టర్ మేస్త్రీగా పని చేస్తూ నష్టాలు రావడంతోపాటు అనారోగ్య సమస్యలు వెంటాడుతుండటంతో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సరోజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Bharata Srinivasa Rao** is the owners of Flat No. 24, Third Floor, M.No.2-22-1/19/24, Swagruha Complex, D Block, Built Up Area 671 sft., with an undivided share of land admeasuring 38.20 sq.yds., out of 2326 sq.yds., Plot No. 19, in survey no. 167, Bhagyanagar Co-Operative Housing Society Ltd, MAP I, situated at Kukatpally Village and Mandal, Medchal-Malkajgiri District who acquired the same vide Registered s